క్లుప్తంగా

మాజీ సర్పంచుల సమస్యలు పరిష్కరించాలి



దీక్షలో కూర్చున్న మాజీ సర్పంచులు

సిరిసిల్లటౌన్: మాజీ సర్పంచుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర సర్కారుపై ఉందని కోనరావుపేట మాజీ జెడ్పీటీసీ గొట్టె రుక్మిణి అన్నారు. వారం రోజులుగా అంబేద్కర్ చౌరస్తాలో మాజీ సర్పంచులు చేపడుతున్న నిరాహార దీక్షలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు సంఘీభావం తెలిపారు. సోమవారం దీక్షల్లో మల్లేశంగౌడ్, భూపతిరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, రవీందర్, నర్సయ్య, లక్ష్మన్, శ్రీనివాస్, జనార్దన్‌తో పాటు 35మంది మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహించాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

చందుర్తి: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఈ నెల 18న అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని గౌడ సంఘం జిల్లా కార్యవర్గసభ్యులు పులి సత్తయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. రాచరికపు వ్యవస్థలో జమీందార్లు, జాగీర్దార్ల అరచాకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడని కొనియాడారు. దళిత, బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చునని నిరూపించిన సామాన్యుడని గుర్తు చేశారన్నారు. అలాగే ఈ నెల 28న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో గుగ్గిళ్ల గంగాధర్, నరేశ్, పులి నారాయణ, గంగాధర్, బుర్ర రాజేశం పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్ విజయప్రకాశ్‌రావును సన్మానిస్తున్న జిల్లా రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు

సిరిసిల్ల: తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన విజయ ప్రకాశ్‌రావును జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించింది. తహసీల్దార్‌కు పూల మొక్కను అందించి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రెడ్డిమల్ల హన్మాండ్లు, సిరిసిల్ల మండల సంఘం అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వావిలాల ఆనందం, జిల్లా కార్యవర్గసభ్యులు బుర్ర మల్లేశంగౌడ్, పంగ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఊరంతా సమస్యలే..

- నిర్వాసితులు సమస్యలతో సతమతం
- పట్టాలు,పరిహారం అందించాలి
- యువతకు ఉపాధి కల్పించాలి

వేములవాడఅర్బన్: ఈ గ్రామం పేరు కొడిముంజ.. మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లో సర్వం కోల్పోయిన ఈ గ్రామస్తుల గోడు పట్టించుకున్న వారు లేకపోయారు. ఉన్న ఊరు మునిగింది, కాని వారి సమస్యలు మాత్రం ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయి. ఏళ్లు గడుస్తున్న నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం అందలేదు. ఇప్పటికీ ఇళ్ల పట్టాలు పూర్తిస్థాయిలో రాక ఇళ్ల నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారు. అధికారులు గ్రామానికి వస్తున్నారు.. పోతున్నారు. కాని సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కారించాలని వారు వేడుకొంటున్నారు.



ఇళ్ల మధ్య మురుగు గుంత



నిరుపయోగంగా శ్మశానవాటిక

ప్రొఫైల్	
ఓటర్లు	1,220
జనాభా	1,860
గృహాలు	352



రోడ్డుపై పారుతున్న మిషన్ భగీరథ నీరు

సమస్యలు ఇవీ..

➡ మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో నీరు రోడ్డుపై పారుతున్నాయి. దాంతో వాహనదారులు, పాదచారులు రోడ్డుపై పడి గాయాలపాలవుతున్నారు.
➡ గ్రామంలోని మురుగు నీటి కాలువలను అన్నింటిని కలిపి వాటిని పక్కన ఉన్న కుంటలోకి మళ్లించాలి.
➡ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నిరుపయోగంగా ఉంది. విద్యార్థులు ప్రయివేట్ పాఠశాలలకు వెళ్లడంతో ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి ఉపాధ్యాయులను కేటాయించాలి.
➡ గ్రామం చుట్టూ హద్దులు ఏర్పాటు చేయాలి
➡ గ్రామాన్ని అనుకుని ఉన్న కరీంనగర్–సిరిసిల్ల రహదారికి డివైడర్ ఏర్పాటు చేశారు. కాని లైటింగ్ లేక రాత్రివేళ చిమ్మ చీకటిగా ఉంది. ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు.

చేయాల్సిన పనులు

శ్మశానవాటికకు అధికారులు దారి చూపించాలి
➡ మహిళ సంఘం భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలి
➡ ఎల్లమ్మ, మల్లికార్జున ఆలయాలకు స్థలాలను కేటాయించి పట్టాలను అందించి, నిర్మాణాలకు నిధులు కేటాయించాలి.
➡ ఇప్పటికిరాని నిర్వాసితులకు 120 ఇళ్ల పట్టాలను అందించాలి.
➡ 18 ఏళ్ల యువతకు 40 మందికి ప్యాకేజీ అందించాలి.
➡ మిగిలిన భూముల పరిహారం అందించాలి.
➡ కుల సంఘాల భవనాలకు స్థలం పట్టాలను అందించి నిధులను మంజూరు చేయాలి.
➡ గ్రామపంచాయతీ ప్రహరీకి నిధులు కేటాయించాలి.
➡ ఈ ప్రాంతంలో నిర్వాసితుల కోసం ప్రభుత్వం ఇండ్రస్టియల్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి.
➡ ఇతర గ్రామాల నిర్వాసితులకు కొడుముంజలో ఇళ్ల పట్టాలను కేటాయించకూడదు.

ఇళ్ల పట్టాను అందించాలి



నాకు ఇప్పటి వరకు ఇళ్ల పట్టా రాలేదు. ఊరు మునిగి ఏళ్లు గడుస్తున్నా ఇళ్ల పట్టాల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. అధికారులు వస్తున్నారు, పోతున్నారు. కాని పట్టాలు మాత్రం ఇచ్చింది లేదు. ఇప్పటికైనా పట్టాలను అందించాలి.

– రాగుల మల్లవ్వ. కొడుముంజ

లీకేజీకి మరమ్మతు చేయాలి



మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీతో నీరు రోడ్డుపై పారుతున్నాయి. ఇప్పటికే పాదచారులు ఇద్దరు జారిపడి గాయాలపాలయ్యారు. అధికారులు పట్టించుకుని మరమ్మత్తులు చేయాలని కోరుతున్నాము.

– రేగుల పర్శరాములు, కొడుముంజ

శ్మశానవాటికకు దారిచూపాలి



గ్రామానికి 2 కిలోమీటర్ల దూరంలో శ్మశానవాటికను నిర్మించారు. దానికి దారిలేక అది నిరుపయోగంగా మారింది. అధికారులు స్పందించి శ్మశానవాటికకు వెళ్లేందుకు దారి చూపించాలని కోరుతున్నాం.

– గుగ్గిల్ల లక్ష్మీరాజం. కొడుముంజ

స్పందన లేదు



శ్మశానవాటిక దారి కోసం అధికారులను కలిశాను. గ్రామంలో ఇళ్ల పట్టాలు రాని నిర్వాసితులందరికీ పట్టాలు ఇవ్వాలని అధికారులకు కలిసి విన్నవించడం జరిగింది. కాని ఇప్పటి వరకు అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదు.

– కదిరె రాజుకుమార్, సర్పంచ్ కొడుముంజ

నియామకం

గౌడ సంక్షేమ సంఘం మండల కార్యవర్గం

గంభీరావుపేట: మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చేరాల వెంకటస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా నిమ్మల తిరుపతిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పరంధాములుగౌడ్(కొత్తపల్లి), బెండె కృష్ణమూర్తిగౌడ్(లింగన్నపేట), జంగంపల్లి శేఖర్‌గౌడ్(మల్లుపల్లి), దత్తాద్రిగౌడ్(గోరింటాల), కార్యదర్శిగా దేవాగౌడ్(కోళ్లమద్ది), నారాగౌడ్(మల్లారెడ్డిపేట), దేవాగౌడ్(నాగంపేట), బిక్షపతి(ముచ్చర్ల), అధికార ప్రతినిధులుగా మురళిమోహన్‌గౌడ్(దమ్మన్నపేట), యాదగిరిగౌడ్(శ్రీగాధ), పర్శరాములుగౌడ్(గంభీరావుపేట), ఈసీ సభ్యులుగా దేవాగౌడ్(సముద్రలింగాపూర్), సింగారపు నాగరాజు గౌడ్, కోశాధికారిగా లచ్చుల గారి నాంపల్లి గౌడ్ ఎన్నికయ్యారు.

కేసీఆర్ కిట్ పంపిణీ



కేసీఆర్ కిట్ అందజేస్తున్న వైద్యాధికారి

ముస్తాబాద్: మండలంలోని పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నార్మల్ డెలీవరి అయిన ముస్తాబాద్‌కు చెందిన చెరుకు స్వాతికి కేసీఆర్ కిట్‌ను అందజేసినట్లు వైద్యాధికారి గీతాంజలి తెలిపారు. పీహెచ్‌సీలో అత్యుత్తమ వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. ప్రజలు గమనించి సుఖ ప్రసవాలకు పైసా ఖర్చు లేకుండా పీహెచ్‌సీలకు రావాలని కోరారు. వైద్యసిబ్బంది ఉన్నారు.

సంపూర్ణ పారిశుధ్యంపై శ్రద్ధ



చెత్త సేకరిస్తున్న సిబ్బంది

ముస్తాబాద్: ముస్తాబాద్ పట్టణంలో సంపూర్ణ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఇన్‌చార్జి ఈవో శ్రీనివాస్ అన్నారు. పంచాయతీ కార్మికులు సమ్మె విరమణ అనంతరం వీధుల్లో పేరుకుపోయిన చెత్తను సేకరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రధాన రహదారులతోపాటు మారుమూల వార్డుల్లో కూడా డ్రెయినేజీలను శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు. అలాగే నీటి సరఫరాకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రజలు ఇంటి వద్దకు వచ్చే ట్రాక్టర్లు, వ్యాన్‌లకు చెత్తను ఇవ్వాలని కోరారు. వీధుల్లో, మురుగు కాల్వల్లో ఎవరు చెత్త వేయవద్దన్నారు. వానకాలం సీజన్‌లో దోమలు, ఈగలు వ్యాప్తి చెందుతాయన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఎద్దుకు టీకా వేస్తున్న అధికారులు

ఎల్లారెడ్డిపేట: పశువుల సంరక్షణలో రైతులు భాస్వాములు కావాలని, గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారిణి రేణుక అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం కిష్టునాయక్ తండాలో పశువులకు వ్యాపిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణకు గురువారం పశువైద్య శిబిరం నిర్వహించి టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారిణి రేణుక తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభు నాయక్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

కోనరావుపేట: మండలం బావుసాయిపేట గ్రామంలోని క్రీడాకారులకు ఎంపీటీసీ యాస్మిన్ పాషా, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా రెండు వాలీబాల్లు, నెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎక్కల్‌దేవి శ్రీనివాస్, సురబి శ్రీనివాసరావు, అనిల్ యాదవ్, తిక్కల పోచయ్య, లక్ష్మణ్, శివరాజు, శేఖర్, పవన్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్‌లో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పొన్నాల పద్మారెడ్డి, కనమేని పద్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రఘు, ఎల్లయ్య, రాజు, విశ్వనాథ్, వెంకన్న పాల్గొన్నారు.

జాతీయభావాన్ని ఎలుగెత్తి చాటుదాం

- సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కళ
- 28 వేల జెండాలు పంపిణీ



సిరిసిల్లటౌన్: ఇంటింటికీ జెండాను పంపిణీ చేస్తున్న జిందం కళ

సిరిసిల్లటౌన్: ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా పట్టణ ప్రజలు జాతీయ భావాన్ని ఎలుగెత్తిచాటాలని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పిలుపునిచ్చారు. సోమవారం ఆమె సిరిసిల్లలో హర్ ఘర్.. తిరంగా ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగధనుల స్మరణలో ప్రజలు స్వాతంత్ర్యోత్సవాల్లో విధిగా పాల్గొనాలని ఇందుకు ఇంటింటా తిరంగా జెండా ఎగురవేయాలని కోరారు. ఈమేరకు మున్సిపల్ పరిధిలోని 28 వేల ఇళ్లకు జాతీయ జెండాలను ఆమె పంపిణీ చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆయా వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.



వేములవాడఅర్బన్: కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

జెండాలు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఇంటింటా జాతీయ జెండాలను పంపిణీ చేసి, వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

విద్యార్థుల ప్రతిజ్ఞ

వేములవాడఅర్బన్: వేములవాడ మండలంలోని అగ్రహారం శ్రీరాజరాజేశ్వరస్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఆధ్యాపకులు కళాశాలలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.రాజగోపాల్, అధ్యాపకులు, వలంటీర్లు పాల్గొన్నారు.



పురవీధుల్లో బీజేపీ ర్యాలీ

సిరిసిల్లటౌన్: 76వ స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా జాతీయ జెండాను ఇంటింటా ఎగురవేయాలని కోరుతూ సోమవారం సిరిసిల్ల పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ ఆధ్వర్యంలో 'మేరా మాటి.. మేరా దేశ్' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రధాన వీధుల్లో వందలాది సంఖ్యలో బైక్‌లపై ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాను ప్రతిఇంటిపై ఎగురవేయాలని కోరుతూ నినా దాలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోఆర్డినేటర్ అన్నల్‌దాస్ వేణు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు ఆడెపు రవీందర్, శీలం రాజు, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు లగిశెట్టి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, కైలాష్ సిరస్వాల్, మల్లడపేట భాస్కర్, బూర విష్ణు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను మోసం చేసిన ప్రభుత్వం

- ముస్తాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన
- సీఎం కేసీఆర్ చిత్రపటం దహనం



ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగులకు జీవన భృతి కల్పిస్తామన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, నిరుద్యోగ యువతను మోసం చేసిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి ఆరోపించారు. నిరుద్యోగ యువతను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ నాయకులు ముస్తాబాద్‌లో సోమవారం ర్యాలీ నిర్వహించారు. రాజీవ్‌చౌక్‌లో ధర్నా చేపట్టి, సీఎం చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ సమయంలో అందరికీ ఉద్యోగాలు వస్తాయని ఆశచూపిన కేసీఆర్, తెలంగాణ వచ్చాక ఎవరికి ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. కనీసం స్వయం ఉపాధికి కూడా అవకాశాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయకపోవడంతో ఉన్నత చదువులు చదువుకున్న యువత దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అందరికీ ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, ఎంపీటీసీ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, దుబ్బాక రాజు, కొండల్‌రెడ్డి, భాను, బాపురెడ్డి, రమేశ్, నవీన్, సిద్దారెడ్డి, రాజు, రాజిరెడ్డి, రాంరెడ్డి, వుచ్చిడి బాల్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, అనిల్, మోహన్‌రెడ్డి, నర్సింలు, నరేశ్, ప్రశాంత్, వంశీ పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తులపై విచారణ

వేములవాడరూరల్: ప్రభుత్వం నిరుపేదల కోసం ఏర్పాటు చేసిన దరఖాస్తుల్లో వచ్చిన వివిధ దరఖాస్తులపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టారు. వేములవాడ రూరల్ మండలంలోని 17 గ్రామాల్లో గృహలక్ష్మి పథకం కింద 841 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఈనెల 10తో ఈ ప్రక్రియ ముగిసినప్పటికీ ఇచ్చిన దరఖాస్తులపై గ్రామాల్లో కార్యదర్శులు, మండల అధికారులు ప్రత్యేకంగా గ్రామాల వారీగా విచారణ చేపట్టారు. ఇందులో భాగంగానే సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యదర్శులు, ఎంపీడీవో రాంరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీవో రమేశ్ ప్రత్యేకంగా పరిశీలన చేపట్టారు. ఇందులో అర్హులైన వారి జాబితాను పూర్తిగా తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

బోయినపల్లి: మండలంలోని స్తంభంపల్లి, గుండన్నపల్లి, రామన్నపేట, రత్నంపేట గ్రామాల్లో సోమవారం ఎంపీవో ప్రణీత గృహలక్ష్మి దరఖాస్తుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిగతా పలు గ్రామాల్లో ఆయా గ్రామాల టీం లీడర్లు దరఖాస్తులను విచారించారు. ఈ కార్యక్రమంలో విచారణ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



బోయినపల్లి: రత్నంపేటలో విచారణ చేస్తున్న ఎంపీవో ప్రణీత

భూసమస్యల పరిష్కారంపై దృష్టిసారించాలి



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న జెడ్పీటీసీ

చందుర్తి: రైతుల భూసమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని స్థానిక జెడ్పీటీసీ నాగం కుమార్ కోరారు. తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల్లోని రైతులు భూములు ఇంకా ఆన్‌లైన్‌లో లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మరికొందరి భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని, దీంతో రైతులకు పెట్టుబడి సీజన్ కావడంతో బ్యాంకు రుణాలు తీసుకోలేపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, ఎంపీటీసీ మ్యాకల గణేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి గొట్టె ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి కన్వీనర్ మల్లేశం, నాయకులు చంద్రం పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌కు సన్మానం

కోనరావుపేట: రాష్ట్ర మార్క్‌ఫెడ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన కోనరావుపేట సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్యను జిల్లా యాదవ సంఘం నాయకులు సోమవారం సన్మానించారు. జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్‌యాదవ్, గౌరవాధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు జక్కుల నాగరాజు, సర్పంచులు రవి, జవహర్‌రెడ్డి, నాగారం సత్యం, నాయకులు గోగు మల్లేశం, తొట్ల రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ



బోయినపల్లి: మండలంలోని మల్లాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలకు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొల్లం ప్రతాప్‌రెడ్డి కుమారులు బొల్లం వెంకటేశ్వర్‌రెడ్డి, బొల్లం జీవన్‌రెడ్డి సోమవారం విద్యార్థులకు కంప్యూటర్‌తో పాటుగా ప్రింటర్ ఇతర సామగ్రిని వితరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు ఇల్లెందుల శంకరయ్య, బురుగుల నందయ్య, వైస్ఎంపీపీ నాగయ్య, ఎంపీటీసీ గీత, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, నాయకులు ఐల శివరాం, బెంద్రం మాధవరెడ్డి, ఆడెపు ద్వితీయ చంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట: ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం లేదని, హామీల అమలు కోసం ఈనెల 21న జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టబోయే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సావనపెల్లి మల్లేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 5 వేల మంది గిరిజన రైతులు పోడుభూములను సాగు చేసుకుంటుంటే ప్రభుత్వం మాత్రం 12వందల మందికి మాత్రమే పట్టాలు ఇచ్చిందని అన్నారు. దళితబంధు, బీసీ బంధు, డబుల్ బెడ్ రూం ఇళ్లను బీఆర్ఎస్ పార్టీ అనుకూలమైన వ్యక్తులకే ఇస్తున్నారని, ప్రజలందరూ ధర్నా కార్యక్రమానికి హాజరుకావాలన్నారు.

ఫోర్‌లేన్ రోడ్డు పనులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

బోయినపల్లి: కరీంనగర్ నుంచి సిరిసిల్ల వెళ్లే దారిలో మండలంలోని కొదురుపాక గ్రామ పరిధిలో నిర్మిస్తున్న ఫోర్‌లేన్ రహదారి విస్తరణ పనులు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని గ్రామానికి చెందిన యువకులు, కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు కూస శ్రీనివాస్‌రెడ్డి, హరీశ్ పాల్గొన్నారు. కాగా ఫిర్యాదులో గతంలో పోసిన బీటీ తీయకుండానే మట్టిపోస్తున్నారని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం



ఎల్లారెడ్డిపేట: జాతీయ స్థాయిలో సామాజిక సేవా కార్యకర్త అవార్డు అందుకున్న ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డిని సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. వెంకట్‌రెడ్డి ఇలాంటి మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గంట శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు దేవాగౌడ్, ఎల్లాగౌడ్, రమేశ్‌గౌడ్, నర్సయ్య, నారాయణ, వెంకటి, తిరుపతి, సత్తయ్య, అంజయ్య, వెంకట్‌రాజం, వెంకటయ్య, సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

పరామర్శ

గంభీరావుపేట: ఇటీవల మృతి చెందిన బీజేపీ మండల నాయకుడు చిటుకుల లక్ష్మణ్ కుటుంబాన్ని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా నాయకులు దేవసాని కృష్ణ, మేకార్తి శ్రీనివాస్ సోమవారం పరామర్శించారు. కుటుంబసభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సెస్ మండల మాజీ డైరెక్టర్ కొక్కు దేవేందర్‌యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, మురళీ మోహన్‌గౌడ్, సర్వోత్తం పాల్గొన్నారు.